సందడిగా 'సద్దుల బతుకమ్మ'

ఖమ్మం జిల్లాలో సద్దుల బతుకమ్మ సంబురాలు గురువారం అంబరాన్నంటాయి. వీధులన్నీ బతుకమ్మ ఆటపాటలతో మార్మోగాయి. ఉదయం నుంచే ఆడబిడ్డలు ఎంతో ఓర్పుగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో..', 'గౌరమ్మ తల్లీ పోయిరావమ్మా..' అంటూ వీడ్కోలు పలికారు. బతుకమ్మలన్నింటినీ గంగమ్మ తల్లి ఒడికి వైభవంగా సాగనంపారు. ఖమ్మం పాండురంగాపురంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాటలకు స్టెప్పులేస్తూ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. సద్దుల బతుకమ్మ సంబురాలను తిలకించేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. **– నమస్తే నెట్‌వర్క్**

రఘునాథపాలెం : పాండురంగాపురం రామలింగేశ్వర ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న ఆడబిడ్డలు

కూసుమంచిలో బతుకమ్మ సంబురాలు

తిరుమలాయపాలెం: పిండిప్రోలులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

ఖమ్మం రూరల్: పెద్దతండా పంచాయతీ ఆర్ఎస్‌నగర్‌లో..

ఎర్రుపాలెం : అంగన్‌వాడీ కేంద్రంలో..

బోనకల్లు : బతుకమ్మలు ఆడుతున్న మహిళలు

వేంసూరులో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

సత్తుపల్లి : బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే రాగమయి

బతుకమ్మలతో చిన్నారులు

కొణిజర్ల : తీగలబంజరలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బ్రిడ్జి పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, అక్టోబర్ 10 : నగరంలోని ప్రకాశ్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. దసరా నుంచి ప్రకాశ్ నగర్ బ్రిడ్జి దగ్గర పాత లో లెవల్ కాజ్ వే డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి చేసి రాకపోకలను ప్రారంభించాలని, ఆ దిశగా పనులను శుక్రవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్‌లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.1.90 కోట్ల వ్యయంతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు గురువారం మంత్రి శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రకాశ్ నగర్ బ్రిడ్జి వద్ద పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదలతో దెబ్బతిన్న బ్రిడ్జి పునరుద్ధరణ పనులు వంద రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, ఆర్అండ్‌బీ డీఈ చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్న మంత్రి

రఘునాథపాలెం, అక్టోబర్ 10: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వీ వెంకటాయపాలెం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద కుతుంబాక పుల్లయ్య కుటుంబం ఆధ్వర్యంలో గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన..

తొలుత మండలంలోని వీవీ పాలెం, గణేశ్వరం, చింతగుర్తి గ్రామాల్లో మంత్రి తుమ్మల పర్యటించారు. ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

పలు కుటుంబాలకు 'అజయ్' పరామర్శ

ఖమ్మం/ రఘునాథపాలెం, అక్టోబర్ 10: మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ముందుగా ఖమ్మం శ్రీనివాసనగర్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు భార్య కవితను పలుకరించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రకాశ్‌నగర్‌లో దడాల పాండురంగా, సరితా క్లినిక్ సెంటర్‌లో పగడాల లక్ష్మయ్య, రఘునాథపాలెం మండలం వీవీ పాలెంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కీమానాయక్ తండ్రి బానోత్ చందా ఇటీవల మరణించగా వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. అలాగే మంచుకొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు భూక్యా రామునాయక్ కుమారుడు అజయ్‌కుమార్ – లక్ష్మీ సౌందర్యలకు ఇటీవల వివాహం జరుగగా.. నూతన దంపతులను అజయ్‌కుమార్ ఆశీర్వదించారు. బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, బచ్చు విజయ్‌కుమార్, దడాల రఘు, పాలడుగు పాపారావు, ఎర్రా అప్పారావు, పత్తిపాక రమేశ్, ఖయ్యూమ్, మస్తాన్, గుత్తా రవి, భూక్యా లక్ష్మణ్‌నాయక్, మాదంశెట్టి హరిప్రసాద్, రామారావు, రాణి, తాతా వెంకటేశ్వర్లు, విజయ్, లాలు, భీమా, శంకర్, తిరుపతయ్య, కాపా భూచక్రం, దానయ్య, నరేశ్, రామోజీ, లాల్‌సింగ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న అజయ్‌కుమార్

నూకల నరేశ్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

సీనియర్ రాజకీయ నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని మాజీ మంత్రి అజయ్‌కుమార్ ఆకాంక్షించారు. అజయ్‌కుమార్ మహబూబాబాద్ జిల్లాలోని పురుషోత్తమగూడెంలోని అతడి నివాసానికి గురువారం చేశారు. నరేశ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దుర్గాదేవీ అవతారంలో అమ్మవారు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు ఎనిమిదో రోజు గురువారం వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. సత్తుపల్లి, పెనుబల్లి మండలాల భక్తులు దుర్గాదేవిగా, రఘునాథపాలెం మండల భక్తులు సరస్వతీదేవిగా అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపాల్లో ఉదయం కుంకుమ పూజలు నిర్వహించారు.

– నమస్తే నెట్‌వర్క్

పూజలు చేస్తున్న డీఎంహెచ్‌వో సుబ్బారావు దంపతులు

స్నేహితుడికి గుర్తుగా 'సంతోశ్' క్రికెట్ టోర్నమెంట్

ఖమ్మం, అక్టోబర్ 10: తమ స్నేహితుడు సంతోశ్‌కు గుర్తుగా భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని సంతోశ్ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ పేర్కొన్నారు. తన మిత్రుడు సంతోశ్ తమకు దూరమై రెండేళ్లపుతున్న అతడికి గుర్తుగా సంతోశ్ సేవా ట్రస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఖమ్మంలోని పటేల్ స్టేడియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం రూపంలో తమ మిత్రుడు దూరమవడం చాలా బాధాకరమని అన్నారు. అందుకని రోడ్డు ప్రమాదాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు-కోదాడ
OS No.195/2022
Between:
నూనె ఉషారాణి, భర్త యోగానందరావు,
వ॥50 సం॥, వృత్తి గృహిణి, నివాసం కోదాడ టౌన్ & మండలం, సూర్యాపేట జిల్లా
...వాది
And
సింగు హనుమంతరావు, తండ్రి పూర్ణయ్య, వృత్తి వ్యవసాయం, కేరాఫ్. మలినేని గోపయ్య (ఇల్లు) నివాసం 6వ వీధి, ప్రకాశ్‌నగర్, ఖమ్మం టౌన్ & జిల్లా, ప్రస్తుత నివాసం పెద్ద మండవ గ్రామం ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా
...ప్రతివాది
To,
పైన పేర్కొన్న వాది తమ బాకీ రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా వేసియున్నారు. ఎన్నిసార్లు సమన్లు పంపినను ప్రతివాది అందుబాటులో వుండుట లేదు. ది.24-10-2024న ఉదయం: 10-30 గం॥కు ప్రతివాది స్వయంగా కాని వారి అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరు అయిన సమాధానము చెప్పవలసియున్నది. ప్రతివాది పైన పేర్కొన్న తేదికి హాజరు కానట్లయితే వారిని Ex.Party గావించెదరు.
//కోర్టు ఉత్తర్వులతో//
తేది:09-10-2024
స్థలం: కోదాడ
సం/- నాగుబండి కృష్ణమూర్తి, అడ్వకేట్
ఇం.నెం.3-199/1/సి,పబ్లిక్ క్లబ్ ఎదురుగా
నయానగర్, కోదాడ-508206, సూర్యాపేట జిల్లా.
సెల్ నెం.9848256389

రేపటి నుంచి కోటమైసమ్మ జాతర ప్రారంభం

కారేపల్లి, అక్టోబర్ 10: కోట మైసమ్మ జాతర శనివారం నుంచి ప్రారంభం కానున్నది. ప్రతి ఏడాది దసరాను పురస్కరించుకొని మండల పరిధిలోని ఉసిరికాయపల్లిలోని కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో 5 రోజుల పాటు జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. జాతరకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను దేవాదయ శాఖ ఆధ్వర్యంలో పూర్తి చేసినట్లు ఈవో కొండకింద శ్రీనివాసచార్యులు తెలిపారు. డీసీపీ ప్రసాదరావు, ఏసీపీ బీ.తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో 120 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు చేయనున్నారు.

గొప్ప మానవతావాది రతన్ టాటా: నామా

ఖమ్మం/ రఘునాథపాలెం, అక్టోబర్ 10: దేశ దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా గొప్ప మానవతావాది అని ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. రతన్ టాటా మరణం పట్ల గురువారం ఆయన ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా మరణం భారత పారిశ్రామిక రంగానికి, దేశానికి తీరని లోటని అన్నారు.

నిజమైన దేశ భక్తుడు రతన్ టాటా అని పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ యూనియన్ బాధ్యుడు కోటేశ్వరరావు అన్నారు. రతన్ టాటా మరణం పట్ల వారు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో రతన్ టాటా ఫ్లెక్సీకి పూలు చల్లి నివాళులర్పించారు.

బాలల సదనం పిల్లలతో కలెక్టర్ భోజనం

ఖమ్మం వ్యవసాయం, అక్టోబర్ 10: అనాథ అనే భావన తొలగించుకోవాలని, ఇతర పిల్లలతో సమానంగా అన్ని రంగాల్లో రాణించేందుకు అన్ని అవకాశాలు ఉంటాయని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బతుకమ్మ వేడుకల అనంతరం బుధవారం రాత్రి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్, డీడబ్ల్యూవో రాగోపాల్ రెడ్డి ఖమ్మంలోని బాలల సదనంలో ఉన్న 27 మంది పిల్లలను కలిశారు. వారందరినీ నగరంలోని ఓ రెస్టారెంట్‌కు తీసుకెళ్లి అక్కడ వారితో డిన్నర్ చేసి సరదాగా గడిపారు.

అన్నదాన మండప నిర్మాణానికి భూమి పూజ

భూమి పూజ చేస్తున్న నారాయణ నంబూద్రి

రఘునాథపాలెం, అక్టోబర్ 10: అయ్యప్ప మాలధారణ స్వాములకు శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే నిత్య అన్నదాన మండప నిర్మాణానికి ఖమ్మం అయ్యప్ప దేవాలయం నంబూద్రి నారాయణ గురుస్వామి గురువారం భూమి పూజ చేశారు. ఖమ్మం ముస్తాఫానగర్ పెట్రోల్ బంక్ పక్కన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరేళ్లుగా అన్నదానం చేస్తున్నట్లు చైర్మన్ చిన్నా రవి గురుస్వామి తెలిపారు.

బొప్పన గాంధీకి మాజీ ఎంపీ నామా నివాళి

ఖమ్మం, అక్టోబర్ 10: ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బొప్పన గాంధీ మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిరకాల మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఖమ్మం జిల్లా గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధిలో గాంధీ చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు. కొద్ది రోజుల క్రితం అమెరికాలో బొప్పన గాంధీ మృతిచెందిన విషయం విదితమే. అతడి భౌతికకాయాన్ని గురువారం ఖమ్మంలోని ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ బొప్పన గాంధీ భౌతికకాయాన్ని మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఆయన సోదరుడు నామా సీతయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల సందర్భంగా ఆప్తమిత్రుడి పాడే మోసి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో లాభం

రఘునాథపాలెం, అక్టోబర్ 10: పామాయిల్ సాగుతో జిల్లాలోని రైతులకు అధిక లాభం చేకూరుతుందని రఘునాథపాలెం సొసైటీ అధ్యక్షుడు తాతా రఘురాం పేర్కొన్నారు. రఘునాథపాలెం రైతువేదికలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ప్రత్యేకంగా వీ వెంకటాయపాలెం వద్ద ఎన్నెస్పీ కెనాల్‌పై రఘునాథపాలెం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయించి మండలంలోని అన్ని చెరువులను నింపేందుకు మంత్రి తుమ్మల చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ నెల 12న సత్తుపల్లిలో జరిగే 'పామాయిల్ రైతుల అవగాహనా సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

కిడ్నాప్ అలా.. ఛేదించారు ఇలా..

ముదిగొండ, అక్టోబర్ 10: పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తిని కొందరు ముఠాగా ఏర్పడి కిడ్నాప్ చేశారు. 48 గంటల్లోనే పోలీసులు ఈ కేసును ఛేదించారు. సీఐ మురళి గురువారం తెలిపిన వివరాలు.. మండలంలోని గంధసిరి గ్రామస్తుడు పస్తం రామరాజు అలియాస్ చిన్న గురూజికి, ఇదే గ్రామంలోని పస్తం ఏసురాజుకు మధ్య పాత కక్షలు ఉన్నాయి.

కిడ్నాప్ ముఠా ఏర్పాటు..

ఏసురాజును కిడ్నాప్ చేయించి డబ్బులు రాబట్టేందుకు రామరాజు పథకం వేశాడు. దీనిని అమలు చేసేందుకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరికి చెందిన దగ్గుపాటి రమాదేవిని సంప్రదించాడు. ఆమెకు అడ్వాన్స్‌గా రూ.50 వేలు ఇచ్చాడు. ఆమె తన అనుచరులైన కంచర్ల నాగేశ్వరరావు, దాసరి రమేశ్, మరో ఇద్దరిని (వసికర్ల సాయికృష్ణ, కమతం వినీత్) కలుపుకుని ముఠాగా ఏర్పడ్డారు. రామరాజును కిడ్నాప్ చేసేందుకు కారు కావాలంటూ డ్రైవర్ పలిమెల ప్రవీణ్‌ను అడిగారు. అతడికి కొంత అడ్వాన్స్ ఇచ్చారు. ఏసురాజు కదలికలను తెలుసుకునేందుకు అతడి సామాజిక వర్గానికే చెందిన గంధం అంజయ్యను నియమించుకున్నారు.

ఇలా కిడ్నాప్ చేశారు..

ఏసురాజు గత నెల 25న గంధసిరిలో కుల పంచాయతీకి వచ్చాడు. అది పూర్తయిన తర్వాత కారులో ఒక్కడే బయల్దేరాడు. ఈ సమాచారాన్ని కిడ్నాప్ ముఠాకు అంజయ్య చేరవేశాడు. ఆ రోజు సాయంత్రం ఏసురాజు వస్తున్న కారును గంధసిరి శివారులో కిడ్నాప్ ముఠా (కంచర్ల నాగేశ్వరరావు, దాసరి రమేశ్, వసికర్ల సాయికృష్ణ, కమతం వినీత్, డ్రైవర్ పలిమెల ప్రవీణ్) తమ కారుతో అడ్డగించింది. ఏసురాజును ఆ ముఠా సభ్యులు తమ కారులోకి ఎక్కించుకుని కొట్టుకుంటూ ఖమ్మంలోని కొత్త బస్టాండ్ వరకు తీసుకెళ్లారు. 'రూ.లక్ష ఇస్తే వదిలేస్తాం. లేకపోతే చంపుతాం' అని బెదిరించారు. అప్పటికే భయాందోళనతో ఉన్న ఏసురాజు.. కంచర్ల నాగేశ్వరరావుకు రూ.60 వేలు పంపాడు. మిగిలిన డబ్బును తర్వాత ఇస్తానన్నాడు. ఆ రోజు అర్ధరాత్రి సమయంలో ఏసురాజును ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలో ఆ కిడ్నాప్ ముఠా వదిలేసి వెళ్లింది. ఆ తర్వాత కూడా ఆ ముఠా బెదిరించడంతో అతడు రూ.16,500చొప్పున రెండుసార్లు పంపాడు.

పోలీసులకు ఫిర్యాదు..

తనను ఆ ముఠా చంపుతుందేమోనన్న భయంతో ఉన్న ఏసురాజు.. ఎవరికీ చెప్పలేదు. ఆ తర్వాత ఈ నెల 8న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితులను పట్టుకునేందుకు బృందాలను సీఐ ఏర్పాటు చేశారు.

ముఠా పట్టుబడింది ఇలా..

నిందితులు రామరాజు, రమాదేవి, నాగేశ్వరరావు, రమేశ్, సాయికృష్ణ, వినీత్, ప్రవీణ్, అంజయ్య కలిసి మూడు కార్లలో విజయవాడ వైపు వెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు ముదిగొండ శివారులోని హైవే వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. మూడు కార్లలో వెళ్తున్న నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. 10 సెల్‌ఫోన్లు, కార్లు స్వాధీనపర్చుకుని సీజ్ చేశారు.

మధిరలో సబ్‌కోర్టు ఏర్పాటుపై పరిశీలన

మధిర, అక్టోబర్ 10: మధిరలో త్వరలో సీనియర్ సివిల్ జడ్జి సబ్‌కోర్టు ఏర్పాటు చేసేందుకు మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ నెల 19న సీనియర్ సివిల్ సబ్‌కోర్టు ప్రారంభ కార్యక్రమం నిర్వహించేందుకు జూనియర్ సివిల్ జడ్జితో పాటు, పోలీసులు కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కోర్టును తెలంగాణ తల్లి సెంటర్‌లోని రిక్రియేషన్ క్లబ్‌లో ఏర్పాటు చేయనున్నారు. వైరా ఏసీపీ రెహ్మాన్, కోటేశ్వరరావు, జగన్మోహన్‌రావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రమేష్, వెంకట్రావు, సత్యనారాయణ, సీఐ మధు పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ సీఎం పర్యటన

మధిర, అక్టోబర్ 10: రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో శుక్రవారం పర్యటిస్తున్నట్లు ఆయన ప్రైవేటు సెక్రటరీ టీ.భాస్కరశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీన రాత్రి హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి బయల్దేరి 11.45 గంటలకు మధిర ఆయన క్యాంపు కార్యాలయంలో రాత్రి బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు నియోజకవర్గంలోని బోనకల్లు మండలం గోవిందాపురం-ఎల్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, అక్టోబర్10: గౌరిగూడెం 33 కేవీ. ఫీడర్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం సదాశివపాలెం 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ పరిధిలోని నారాయణపురం ఫీడర్, తుంబూరు ఫీడర్, సదాశివపాలెం ఫీడర్, గౌరీగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తూరు, రేజర్ల, గౌరీగూడెం, సర్వరాయఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నటు ఏఈ శరత్ తెలిపారు.

టీఎన్‌జీవోస్ రఘునాథపాలెం యూనిట్ ఏకగ్రీవం

కారేపల్లి, అక్టోబర్10: టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం ఆదేశానుసారం జిల్లా అడహక్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి, సింగరేణి, రఘునాథపాలెం మండలాల టీఎన్‌జీవోస్ యూనిట్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. యూనిట్ అధ్యక్షుడిగా మెట్టు వీరయ్య, జనరల్ సెక్రటరీగా జాబిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా మొహమ్మద్ ఫజల్‌తో పాటు, మరో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కొణిజర్ల, అక్టోబర్ 10: మండలంలోని పెద్దగోపతి ఆపరేషన్ సెక్షన్ పరిధలోని తనికెళ్ల సబ్‌స్టేషన్‌లో రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుండడంతో ప్రస్తుతం ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక లోడ్ పడుతుంది. దీంతో ఒక కోటి 20 లక్షల వ్యయంతో రూపొందించిన సబ్‌స్టేషన్‌లో అదనంగా మరో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు, దానికి సంబంధించిన కొత్త బ్రేకర్‌ను గురువారం ఏర్పాటు చేశారు.

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు : సండ్ర

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 10: ప్రముఖ వ్యాపారవేత్త, టాటా గ్రూప్ ఆఫ్ చైర్మన్ రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

డీఎస్సీ ఫలితాల్లో ఐదుగురు ఎంపిక

వైరాటౌన్, అక్టోబర్ 10: వైరా నియోజకవర్గానికి చెందిన సిరిపురం(కెజి) గ్రామానికి చెందిన ఐదుగురు డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. నలుగురు ఎస్‌జీటీలుగా, ఒకరు భాషా పండితులుగా ఉద్యోగం పొందారు. ఇనపనూరి ఉపేంద్ర(ఎస్‌జీటీ), కొత్తపల్లి శివప్రసాద్(ఎస్‌జీటీ), పూర్ణకంటి రాణి(ఎస్‌జీటీ), కంభంపాటి నవ్య(ఎస్‌జీటీగా)లుగా ఎంపికయ్యారు. వీరితో పాటు గ్రామానికి చెందిన అయినాల భరత్ ఎల్‌పి తెలుగు ఉద్యోగానికి ఎన్నికయ్యారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపనకు ఏర్పాట్లు పూర్తి

బోనకల్లు, అక్టోబర్ 10: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మధిర, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలను మంజూరు చేసింది. ఈ భవనాలకు శుక్రవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం గోవిందాపురం-ఎల్ గ్రామంలో ఉదయం 11 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జిల్లా ఉన్నతాధికారులు శంకుస్థాపన కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

మెడిసిన్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

వైరాటౌన్, అక్టోబర్ 10: మున్సిపాలిటీ పరిధిలోని దిద్దెపూడి గ్రామానికి చెందిన పానెం శ్రీహర్షితకు ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. వైరా పట్టణానికి చెందిన అయిలూరి లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమార్తె శీలం కిరణ్మయి రూ.10వేలు ఇచ్చారు. వైరా పట్టణ కాంగ్రెస్ నాయకుడు దార్న రాజశేఖర్ ఆధ్వర్యంలో బొర్రా యూత్ సభ్యుల దాతృత్వంతో ఇచ్చిన రూ.22,500 అందజేశారు. వైరాటౌన్, అక్టోబర్10: శ్రీహర్షితకు పేబ్యాక్ టు సొసైటీ స్థాపకుడు జంగం లక్ష్మణ్ రావు చొరవతో సభ్యులు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.ప్రతాప్, డాక్టర్ నవ్యకాంత్, డి.జగదీశ్, కె.విజయ్, డి.రవికుమార్, నూరుద్దీన్ సహకారంతో రూ.10వేలు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఎర్రుపాలెం, అక్టోబర్ 10: మండలంలోని పెద్దగోపవరానికి చెందిన మందా నాగేశ్వరరావు గత నెల 28న గుండెపోటుతో మృతిచెందాడు. వారి కుటుంబాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ చుంచు శ్రీనివాసరావు, మధిర ఎంపీడీవో బీ.వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. ఉద్యోగులు అందరూ కలిసి రూ.72 వేలు ఆ కుటుంబానికి అందజేశారు.

పాఠశాలలో ఖర్మ వంటకంపై వివాదం

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 10: సత్తుపల్లి పట్టణ పాత యూపీఎస్ హెచ్ఎం చిత్తలూరి ప్రసాద్ తల్లి వీరమ్మ ఖర్మ వంటకాలు చేయడంపై వివాదమైంది. దసరా శెలవుల్లో మధ్యాహ్న భోజన వంట కార్మికులచే బుధవారం పాఠశాలలో వంటకాలు చేయించిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కొందరు డీఈవో సోమశేఖర్‌శర్మకు ఫిర్యాదులు చేశారు. డీఈవో ఆదేశాలతో ఎంఈవో నక్కా రాజేశ్వరరావు జరిగిన ఘటనపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని చిత్తలూరి ప్రసాద్‌కు షోకాజు నోటీసు జారీ చేశారు. కాగా చిత్తలూరి ప్రసాద్‌ను కొణిజర్ల ప్రాథమిక పాఠశాలకు డిప్యూటేషన్‌పై బదిలీ వేటు పడింది. ఉన్